వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 12 నవంబర్ 2022

11 మంది సీఐలు బదిలీ

కడప క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:

కడప, కర్నూలు రేంజి పరిధిలో 11 మంది సీఐలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో పోరుమామిళ్ల సీఐ ఎం.రమేష్‌బాబును వీఆర్‌కు బదిలీ అయ్యారు. కలకడ సీఐ ఎ.సురేష్‌రెడ్డి పోరుమామిళ్ల సీఐగా, కడప రూరల్ సీఐ శ్రీరామ్ శ్రీనివాసులు కడప వీఆర్‌కు, చిన్నచౌకు సీఐ కె.అశోక్‌రెడ్డి కడప రూరల్ సీఐగా బదిలీ అయ్యారు. అలాగే వేంపల్లెలో పనిచేస్తున్న సీతారామరెడ్డి కడప వీఆర్‌కు, జమ్మలమడుగు అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న జి.వెంకటేశ్వర్లను వేంపల్లె అప్‌గ్రేడ్‌కు, రిమ్స్‌లో పని చేస్తున్న యు.సదాశివయ్యను జమ్మలమడుగు అప్‌గ్రేడ్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అలాగే కడప స్పెషల్ బ్రాంచిలో పనిచేస్తున్న కె.రామచంద్రయ్యను రిమ్స్ అప్‌గ్రేడ్‌కు, ఒంటిమిట్టలో పనిచేస్తున్న రాజా ప్రభాకర్‌ను కడప వీఆర్‌కు బదిలీ అయ్యారు. అన్నమయ్య జిల్లా రాయచోటి వీఆర్‌లో పనిచేస్తున్న ఆర్.పురుషోత్తం రాజును ఒంటిమిట్ట సీఐగా, తిరుపతి వీఆర్‌లో ఉన్న వెంకటేశ్వర్లను పులివెందుల ట్రాఫిక్ సీఐగా బదిలీ చేస్తున్న డీఐజీ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చెత్త రహిత సమాజానికి సహకరించండి : కమిషనర్

ఎర్రగుంట్ల, నవంబర్ 11, ప్రభాతవార్త

ఎర్రగుంట్ల పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ పగిడాల జగన్నాథం ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలలో పర్యటించి వాటిని శుభ్రం చేయించి ముగ్గులు వేయించి, పూల కుండీలు పెట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అపరి శుభ్రంగా ఉన్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌గా గుర్తించి వాటిని గ్రీన్స్ స్పాట్‌గా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త వాహనాలలలో మాత్రమే వేయాలని అప్పుడు మాత్రమే ఎర్ర గుంట్ల పట్టణం చెత్త రహిత పట్టణంగా మారుతుందని ప్రతి ఇంటిలో తడి పొడి చెత్తలకు వేర్వేరు డబ్బాలు వాడాలని, శుభ్రంగా ఉంటే వ్యాధులు కూడా రాకుండా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ సందీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్ ,హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంత్యోత్సవ సభలో కలెక్టర్

కడప, నవంబర్ 11 ప్రభాతవార్త :

అందరూ విద్యావంతులైతేనే.. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. విద్యతోనే పేదరికాన్ని దూరం చేయగలమని కలెక్టర్ విజయ్ రామరాజు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ స్పందన హాలులో భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతి వేడుక, జాతీయ విద్యాదినోత్సవ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ విజయ రామరాజు ముఖ్య అతిథులుగా హాజరవ్వగా వారితో పాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో పేదరికాన్ని దూరం చేయగలమని, కులం, మతం, వర్గం ఇవేవీ... విద్యకు ప్రమాణికాలు కావన్నారు. విద్యను ఎవరు దొంగలించలేరని, ప్రతి ఒక్కరు ఇష్టంగా విద్యను అభ్యసించాలన్నారు. భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, భారత రత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలా మ్ ఆజాద్ విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని స్వతంత్య సమరయో ధులుగా, కవిగా, రచయితగా, పాత్రికేయులుగా, విద్యావేత్తగా ఆయన సేవలు చిరస్మరనీయం అన్నారు. ఆయన జయంతి వేడుకను జాతీయ విద్యా దినోత్సవంగా, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం మన దేశ ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే.. అందుకు కారణం విద్యారంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషే అన్నారు. ఆయన కృషి ఫలితంగానే గత 70 ఏళ్ల నుండి ఇప్ప టివరకు మన దేశంలో విద్యాభివృద్ధి సాధ్యమైందన్నారు. ఎవ రూ దొంగిలించలేని స్థిరమైన ఆస్తి విద్య మాత్రమే అని, ప్రతి విజయానికీ నాంది కూడా విద్యనే.. అన్న నిజాన్ని సభికులను అర్థమయ్యేలా కలెక్టర్ సందేశమిచ్చారు. అనంతరం సమావే శానికి హాజరైన మదరసా విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవకులనందించిన ప్రతి ఒక్కరినీ స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి శిక్షణా డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరాజు, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కృష్ణకిషోర్,

వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కరీముల్లా, డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం డీఈవో దేవరాజు, సమగ్ర శిక్ష ఏడి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు షఫీ, జఫరుల్లా, జమాల్ వలి, ముస్లిం మైనారిటీ పెద్దలు, పలువురు మైనారిటీ అధికారులు, సంఘ సేవకులు, మదరసా నిర్వాహకులు, విద్యార్థి, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

జిల్లాలో జీవన్ మిషన్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

కలెక్టర్ విజయ్ రామరాజు

జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా.. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలు, ప్రాధాన్యతను గుర్తిస్తూ.. ప్రతి ఇంటికీ శుద్ధ తాగునీటి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని విసి హాలులో.. జల్ జీవన్ మిషన్ ద్వారా.. జిల్లాలో అమలవుతున్న శుద్ధ తాగునీటి సరఫరా పనుల పురోగతిపై.. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ తాగునీటి సరఫరా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా గ్రామీణ ప్రాంతాలు, నూతనంగా ఏర్పాటయిన జగనన్న కాలనీలలో తాగునీటి పథకాల అమలు పనితీరును మెరుగు పరిచేందుకు క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా.. అన్ని గ్రామపంచాయతీల్లో క్లోరినేషన్ సిస్టమ్ ను, ఎఫ్.టి.కె. పనితీరు, నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీటి సరఫరా, డ్రైనేజీ సిస్టమ్ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని రకాల పి.డబ్ల్యు.ఎస్, ఎంపీడబ్ల్యూఎస్, డిపి స్కీములు, సీపీడబ్ల్యూఎస్ స్కీముల నిర్వహణను పటిష్టం చేయాలన్నారు. అలాగే.. బి.డబ్ల్యు.ఎస్. కమిటీలు, అందుకు సంబంధించిన ఖాతాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క ఇంటికీ.. మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు పంపింగ్ నుండి ఇంటి కుళాయి వరకూ.. ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పథకం అమలు నిర్వహణలో.. ఇంప్లిమెంటేషన్ సపోర్టింగ్ ఏజెన్సీ (ఐ.ఎస్.ఏ.) ల సహకారంతో.. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ.. జిల్లాలోని అన్ని గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ లక్ష్యాన్ని సాధించాలన్నారు. అంతే కాకుండా.. అన్ని గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ ద్వారా నివాస ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. అందుకోసం.. అన్ని సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో.. ఆర్.డబ్ల్యు.యస్. ఎస్.ఈ. వీరన్న, ఈఈలు, డిఈలతో పాటు.. అన్ని మండల ఏఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకనకదాసు చేసిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శం

-జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.నవంబర్ 11 ప్రభాతవార్త

ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త శ్రీకనకదాసు సమాజానికి అందించిన సేవలు ఎనలేనివని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ కొనియాడారు. శుక్రవారం శ్రీ కనకదాసు జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ శ్రీకనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులుకు చెందిన శ్రీకనకదాసు 1905- 1609 కాలంలో జీవించిన గొప్ప భక్తుడు ఆయన సమాజానికి అందించిన సేవలు అపూర్వమన్నారు. అప్పట్లో వెనుకబడిన కులాల వారి సంక్షేమం కోసం పాటుబడిన వ్యక్తన్నారు. వీరి అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ముఖ్యంగా కురబ కులాల జీవనోపాధికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బాలక్రిష్ణ, బీసి సంక్షేమ శాఖాధికారి సందప్ప, కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమయిన పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి మున్సిపాలిటిలోని రాయుడుకాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. పిల్లల ఎత్తులు బరువులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. తక్కువ బరువు ఉన్న చిన్నారులను గుర్తించి అదనపు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ప్రభుత్వం మెనూ ప్రకారం ప్రతి రోజు బోజనం పాలు, గ్రుడ్లు, తదితర బలవర్ధ కమయిన ఆహారాన్ని నాణ్యతతో అందించాలన్నారు. పౌష్టికాహారం భుజించడం ద్వారా రక్త హీనత లోపాలు రావని కలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులలో పౌష్టికాహారలోపం ఉన్న చిన్నారులను నిరంతరం పర్యవేక్షించాలని అంగన్‌వాడీ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఐసిడిఎస్ పిడి నిర్మల, సిడిపివో అంగన్‌వాడీ టీచర్‌లు తదితరలు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యకు మార్గదర్శి అబుల్‌కలాం ఆజాద్

-ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి.నవంబర్ 11 ప్రభాతవార్త

భారతదేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శిగా మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మైనార్టీ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో జాతీయ విద్యాదినోత్సవం,మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని జిల్లా అద్యక్షులు జుబేర అలీఖాన్ ఆద్వర్యంలో రాయచోటి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకోవాలని పరితపించిన మహోన్నత వ్యక్తి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అని తెలిపారు. రాయచోటి పట్టణంలో మైనార్టీ భవన్ ఉర్దూ పిజి కళాశాల ఒరిగ రహదారిలో ఏర్పాటవుతున్న పిజి కేంద్రాన్ని భవిష్యత్తులో యూనివర్శిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. పట్టణంలో షాదీఖానా మరియు మౌలానా ఆజాద్ కూడలి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. విద్యా వైద్య ఉపాధ్యాయ సంక్షేమ రంగాలలో విశేషంగా కృషి చేసిన ప్రముఖులకు సన్మానాలు ఎస్ఎస్‌సి నుంచి పిహెచ్‌డి వరకు అగ్రగామిగా నిలిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మెమెంటోలు ఇచ్చి ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సంస్కర్తలు, అబ్దులహక్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజ్, బేపారిమహమ్మద్ ఖాన్, అన్నాసలీం, ఆల్మేవా ప్రధానకార్యదర్శి అసదుల్లా తదితర విద్యా, వైద్య, ఆరోగ్య సంక్షేమ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు తెదేపా ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి విడుదల

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:

కడప జిల్లా తెదేపా ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి డా.జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం రాత్రి 8 గంటలకు సబ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రవీణ్ 29 రోజుల తరువాత జైలు నుంచి బయటకు వచ్చారు. ప్రవీణ్ విడుదల అవుతుండడంతో తెదేపా కడప జిల్లా అధికార ప్రతినిధి దస్తగిరి, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్, తెదేపా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన సెక్రటరీ తాటి శీను, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొందూరు రాజేష్ నాయుడు, టీడీపీ నాయకులు, తెదేపా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పీఈటీలు కాదు.. క్రీడకు పట్టిన పీడలు

- అసోసియేషన్ గొడవలతో ఎస్జీఎఫ్ క్రీడలకు దుమ్మా
- అసోసియేషన్ పెద్ద ఆజ్ఞతో ఎస్జీఎఫ్ క్రీడలకు దూరమైన ప్రభుత్వ పీఈటీలు
- జీతాలు తీసుకునేది ప్రభుత్వం నుండి.. పనిచేసేది ప్రైవేటు అసోసియేషన్‌కు
- క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా పీఈటీల నిర్ణయాలు

పులివెందుల రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త :

వారు క్రీడా పీఈటీలు కాదు.. క్రీడకు పట్టిన పీడలని, వ్యక్తిగత గొడవలను పాఠశాల క్రీడా విద్యార్థులపై చూపిన వైనం మన కడప జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సత్రం పాఠశాల) ప్రాంగణంలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ రంగాలకు సం బంధించి జిల్లా జట్టు ఎంపికలు గురువారం నిర్వహించారు. అయితే ఈ క్రీడా ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి క్రీడాకారులు హాజరు కావాల్సి ఉంది. అయితే అసోసియేషన్ గొడవలతో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా జట్ల ఎంపికకు జిల్లాలోని చాలావరకు ప్రభుత్వ, ప్రైవేటు పీఈ టీలు తమ విద్యార్థులను హాజరు పరచలేదు. ఇది కేవలం అసోసియేషన్‌లో ఉన్న ఒక పెద్దల ఆజ్ఞతోనే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పీఈటీలు తమ విద్యార్థులను

విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న విశ్రాంత పీఈటీ కొండారెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రెటరీ జిలాన్‌బాషా, తదితరులు.

క్రీడలకు పంపకుండా, వారు కూడా హాజరు కాలేదని సమాచారం. ఎస్జీఎఫ్ జనరల్ సెక్రెటరీ సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపికకు సంబంధించి సెలక్షన్ కమిటిలో ఒక మెంబరుగా పీఈటీ రామకృష్ణారెడ్డిని నియమించడమే కారణమైనట్లు తెలుస్తోంది. జిల్లా ప్రైవేటు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్‌లో ఉన్న ఒక పెద్ద తలకు, పీఈటీ (మిగతా IIవ పేజీలో)

జగనన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయండి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 11 ప్రభాతవార్త

జగనన్న ఇళ్ల నిర్మాణాల సమీక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న కొరముట్ల, పంజం, ధ్వజారెడ్డి, తోట శివసాయిలు

రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలకు ఇవ్వనున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయం నందు నియోజకవర్గ ముఖ్య అధికారులతో జగనన్న ఇళ్ల నిర్మాణాలపై ఇంజనీరింగ్, ఆర్‌డబ్లు ఎస్, విద్యుత్తు తదితర శాఖల అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలకు బహుమతిగా జగనన్న కానుకగా ఇళ్లను అందజేయాలనే సదుద్దేశ్యంతో అందరు హౌసింగ్‌తో పాటు ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌లు వేగవంతంగా ఇళ్లను నిర్మించి బాధితులకు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఏవైనా కష్టనష్టాలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో అధికారులు చురుకైన పాత్ర పోషించి ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని లబ్దిదారులకు ఇళ్లను ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, హౌసింగ్ పిడి సాంబశివయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శివరుద్రగౌడ్, ఎంపిడిఒ నాగార్జున, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్‌లు దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, హరిక్రిష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, గోపి, కొప్పల శంకరయ్య, అన్వర్‌బాషా, కరిముల్లా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ ఆలయాలలో భద్రత ఏర్పాట్లు

కడప క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:

కడప పట్టణంలోని ప్రముఖ దేవస్థానాలైన దుర్గగుడి, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, బాలాజీ దేవస్థానం, మృత్యుంజయకుంట శివాలయం, నబీకోట శివాలయంలలో అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి కార్తీక మాసం సందర్భంగా భక్తాదులు దీపాలు వెలిగించేటప్పుడు తగు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా దేవాలయాలలో అగ్ని ప్రమాద నిరోధక యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ యన వెంట ఆలయ పూజారులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టండి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

రాయచోటి.నవంబర్ 11 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా పరిధిలోని గిరిజన గ్రామాల అభి వృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో శుక్ర వారం కలకడ మండలం దిగువతాండ, పెనగలూరు మండలం మల్లేలమ్మ దిన్నె గిరిజన గ్రామాలలో ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. ఆ గ్రామాలలో పర్యటించినప్పుడు స్థానికులు పలు సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరగిందని ఆయన తెలిపారు. ఆ సమస్యల పరిష్కారంలో భాగంగా అన్ని శాఖల అధికారులతో కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేశారు. ఇంకా ఏమి చేయాలి అనే అంశంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలకడ మండలం దిగువ తాండాకు సిమెంట్ రోడ్డు కమ్యునిటీ హాల్ బస్ సెల్టర్ మంజూరయిన పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఆరు జలకళ దరఖాస్తులకు సంబందించి 15 రోజులు లోగా కనీసం 3 బోర్లు వేయాలని అధికారలును ఆదేశించారు. ఆర్‌వో వాటర్ ప్లాంట్ ప్రతిపాదనలు పంపించామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ , కలెక్టర్‌కు వివరించారు. స్మశాన వాటికకు సంబందించి స్థల కేటాయింపు ప్రతిపాదనతో పాటు త్వరగా ఆ స్థలాన్ని అప్పగించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. 20 మంది ఇంటి పట్టాల కొరకు జగనన్న కాలనీ లేఅవుట్ వేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. వారంలోపల గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో ఇంజనీర్‌ను ఆదేశించారు. అలాగే దిగువ తాండా గ్రామంలో దేవాలయం కావాలని సర ప్చంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా టీటీడి ఆద్వర్యంలో దేవాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పొదుపు సంఘాల మహిళలకు జీవనోపాధి రుణాలు ఇవ్వాలని పీడిని ఆదేశించారు. మల్లేలమ్మ దిన్నె గిరిజన గ్రామంలో రోడ్డుపని వెంటనే ప్రారంభించాలన్నారు. ఆ గ్రామంలో పాఠశాల అలాగే ఆధార్‌కార్డులు చేర్పులు మార్పులు, బయోమెట్రిక్, న్యూ ఎంట్రోల్ ఇళ్ల నిర్మాణాలు, డ్రింకింగ్ వాటర్ టెస్టింగ్ తదితర సమస్యలు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

-పాడిరైతుకు భరోసా జగనన్న పాల వెల్లువ :

అన్నమయ్య జిల్లాలో డిసెంబర్ 1వ తేదీ నుంచి అదనంగా 190 గ్రామాలలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని విస్తరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్‌లో పాలవెల్లువ కార్యక్రమం సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలవెల్లువ పథకం ద్వారా పాలకు గిట్టుబాటు ధర పాడిరైతుకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో ఇప్పటికి మదనపల్లె రామసముద్రంలలో రెండు చోప్పున నిమ్మనపల్లెలో ఒక బిఎంసి మొత్తం ఐదు బిఎంసిలు ద్వారా 34వేల లీటర్‌ల పాల సేకరణ జరుగుతోందన్నారు. పెద్దమండెం, వెలిగల్లు, రామాపురం, గాలివీడు, కురబలకోటలలో నిర్మిస్తున్న బిఎంసిలు నిర్మాణం తుదిదశలో ఉందన్నారు. ఆవుపాలు లీటర్‌కు కనీసం 29 నుంచి 39 రూపాయల చొప్పున, గేదె పాలు 39 నుంచి 79 వరకు జరుగుతోందనే విషయాన్ని రైతులకు వివరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జేసి తమీమ్ అన్సారియా, పిఆర్‌డిఏ పిడి సత్యనారాయణ, పశుసంవర్ధక శాఖ జెడి డా.గుణశేఖర్ పిళ్లై, సహకారశాఖ ఏడి గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే గ్రామ సచివాలయ వ్యవస్థ

కురబలకోట, నవంబర్ 11 ప్రభాతవార్త:

ప్రజల వద్దకే పాలన కోసం సిఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పిచ్చలవాండ్లపల్లె గ్రామంలో రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం ద్వారా వివిధ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పిచ్చలవాండ్లపల్లె లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ డిఆర్ ఉమాపతిరెడ్డి, స్థానిక సర్పం

యోగి వేమన విగ్రహం తొలగించడం సాహిత్యాన్ని, కవులను అగౌరవపరచడం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 11ప్రభాతవార్త:

జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి విగ్రహాలు తొల గింపు, అధికార భవనాలకు పార్టీ రంగులు వేయడం పనిపాటుగా మారిందని పోరుమామిళ్ళ మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యోగి వేమన్న విశ్వవిద్యాలయంలో పరిపాలన భవనానికి ఎదురుగా ఉన్న యోగివేమన విగ్రహాన్ని తొలగించి ఆస్థానంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంత దుర్మార్గపు చర్య అని, దీనిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ఇది మన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్, అధికారుల అత్యుత్సాహానికి నిదర్శన మన్నారు. ఎన్ఏఏసి ఇన్స్పెక్షన్ ముసుగులో విగ్రహాన్ని తొలగించడం దారుణ మన్నారు. యూనివర్శిటీలో విద్యా ర్థులు భవిష్యత్‌ని తీర్చిదిద్దవలసిన ప్రభుత్వం పరిపాలన విభాగం, వైస్ ఛాన్సలర్ ఇలా విగ్రహాలు తొలగించడం సిఎం మెప్పు కోసం ఇలా దుర్మార్గంగా వ్యవహరిం చడం దారుణమని తక్షణమే అధికారులు స్పందించి యోగివేమన విగ్రహం, అదే స్థానంలో ఉంచాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి అవార్డుకు ఉర్దూ ఉపాధ్యాయుడు ఎంపిక

కలికిరి నవంబరు 10ప్రభాతవార్త

కలికిరి మండలం మహల్‌కు చెందిన ఉర్దూ ఉపాధ్యాయుడు షబ్బీర్‌బాషా రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ ఉత్తమ అవార్డుకు ఎంపికైయ్యారు. గుంటూరులో జరిగిన జాతీయ విద్యాదినోత్సవం కార్య క్రమం లో ఈఅవార్డు అందుకున్నారు, ఉర్దూ ఉపాధ్యాయులు షబ్బీర్‌బాషా చిన్నమండ్యంలోని ఉర్దూ పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యారంగంలో విద్యార్థులకు తనదైన శైలిలో విద్యను బోధిస్తూ విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారు. 10వ తరగతి పాఠవాల ఉత్తీర్ణత గణితంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం, పాఠవాలను అప్ గ్రేడ్ చేయడంలో చురుగ్గా వ్యవహరించడం ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించింది. గుంటూరులో మైనారిటీ ప్రిన్సిపల్ సెక్రటరి ఇంతియాజ్ అహ్మద్ మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ ఉర్దూ, అకాడమి ఛైర్మన్ నదిఅహ్మద్ ఉపాధ్యాయులు షబ్బీర్‌బాషాను అభినందించారు.

రైతులను చైతన్య పరిచేందుకే శిక్షణా కార్యక్రమాలు

కలికిరి, నవంబరు 11ప్రభాతవార్తః

రైతులను వ్యవసాయం లో చైతన్య పరిచి ఆర్థికాభివద్ధి సాధించేందుకే రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ కార్యకమ్రాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారిణి లక్ష్మి ప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అద్దెవారిపల్లెల గ్రామంలో ఆత్మ రైతుల శిక్షణ కార్యకమ్రం జరిగింది. ఈసందర్భంగా ఆమె వరి, వేరుసెనగలో మేలైన యాజమాన్య పద్ధతులు విత్తన శుద్ధి, విత్తన మోత శాతం సేంద్రీయ వ్యవసాయం గురించి డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఏహెచ్ పీఆర్ హరిత, చంద్రబాబు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాసంస్కర్త : నీలి శ్రీనివాసరావు

కడప ఏడురోడ్లు, నవంబరు 11, ప్రభాతవార్త:

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నగర మైనార్టీ అధ్యక్షుడు ఆసీఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించి ఆయన గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ అధ్యక్షుడు ఆసీఫ్‌ఖాన్, రాష్ట్ర నాయకుడు సత్తార్, ఆరిఫుల్లా, అలీఖాన్, సాదిక్ అలీ,అలెక్స్, సురేష్, ఆందన్ పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం విజయవంతం

కలికిరి, నవంబరు 11ప్రభాతవార్తః

మండలంలో శుక్రవారం పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంత మైంది. శుక్రవారం ఉదయం 6గంటలకే ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కలికిరి పంచాయతీలోని సత్యాపురం, తోపుకాడ హరిజనవాడ, ఎర్రబల్లి గ్రామా లలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతున్నాయా లేదా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై అధికారులు అర్జీలు స్వీకరించి వెంట నే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను అదేశించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజాలోకవర్ధన్, కలికిరి మండలం వైసీపీ మండల కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి , జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి హరి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, సతీష్‌రెడ్డి పలువురు వైసీపీ నాయకులు, ఎంపీడీఓ గంగయ్య, తహశీల్దారు భాగ్యలత, ఏపీఎం దేవసేన ఏఓ మమతారెడ్డి, ట్రాన్సుకో ఏఈ ముజీఫర రహమాన్, ఎస్సై లోకేష్‌రెడ్డి, సిబ్బంది రాజేంద్ర ప్రసాద్ పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌బీకే వలంటీర్లకు శిక్షణ

కే.వి.పల్లె, నవంబరు 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం ఆర్‌బీకే వలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయాధికారిణి ఉమా మహేశ్వరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్‌బీకే వలంటీర్లు రైతులకు సహకరించాలన్నారు. ఆర్‌బీకే కేంద్రాలలో ఉన్న ఎరువులు క్రిమిసంహారక మందుల గురించి రైతులకు తెలియజేయాలని తెలిపారు. రైతులకు అవసర మైన ఎరువులు, క్రిమిసంహారకమందుల ఏఏ మోతాదులో రైతలకు అవసరమో నమోదుచేసుకుని ఆర్‌బీకే సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వడం వల్ల ఆర్‌బీకే సిబ ంది అవసరమైన ఎరువులు క్రిమిసంహారక మందులు తీసుకురావడానికి వీలు ఉంటుందన్నారు. కార్యకమ్రంలో పీలేరు ఏడీఏ రమణరావు, వ్యవసాయాధికారి శ్రావణి, ఆర్‌బీకే సిబ ంది వలంటీర్లుల పాల్గొన్నారు.

డ్రిప్ పరికరాలపై తనిఖీ

కేవి.పల్లె, నవంబరు 11 ప్రభాతవార్తః

మండలంలో ఏపీఎంఐపీ ద్వారా రైతులకు అందజేసిన డ్రిప్ తుంపర్ల పరికరాలకు తనిఖీలు నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమా మహేశ్వరి అన్నారు. మండల కేంద్రంలోని ఆర్‌బీకే కేంద్రంలో పీలేరు, కలకడ, కేవి. పల్లె, పీలేరు మండలాలకు చెందిన ఆర్‌బీకే సిబ ందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రిప్పు తుంపర్ల పరికరాలను రాయితీలపై అందజేస్తున్నామన్నారు. జిల్లాలో 14లక్షల హెక్టార్లకు అందజేస్తామని తెలి పారు. అవసరమైన వారు ఆర్‌బీకే కేందర్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. కార్యకమ్రంలో ఏఓ శ్రావణి, గురుప్రసాద్, హరినారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి సాధ్యం

ప్రత్యేకాధికారి నాగరాజు

గోపవరం,నవంబర్ 11 ప్రభాతవార్త;

ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికాభివృద్ధికూడా సాధ్యమవుతుందని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజు అన్నారు. స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో శుక్రవారం ప్రకృతి వ్యసాయం పైన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రతి మహిళా ఇంటి ఆవరణంలో కూరకాయలను పండించేందు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం వీలైనంతగా తగ్గించుకోవాలన్నారు. ఇప్పటికే రసాయనిక ఎరువుల వల్ల భూసారం తగ్గుతుందన్నారు. ఇప్పటికైనా రైతులతో పాటు మహిళలు కూడా జీవ ఎరువులపై అవగాహనను పెంపోందించుకోవాలన్నారు. మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ బావితరాల వారికి సంపూర్ణారోగ్యాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం పైన అవగాహణను పెంపొందించుకోవాలన్నారు.అదే విదంగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు.కార్యక్రమంలో అంగన్ వాడీలు ఆశా వర్కర్లు సచివాలయపు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

పరి శుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

గోపవరం,నవంబర్ 11 ప్రభాతవార్త;

పరి శుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గోపవరం గ్రామ పంచాయితీ కార్యదర్శి విజయకుమార్ అన్నారు. శుక్రవారం ఆ పంచాయితీ పరిదిలోని గ్రామాలల్లో శుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత వల్ల సంపూర్ణారోగ్యం చేకూరుతుందని ప్రజలు గుర్దించారన్నారు. చెత్త సంపద కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. అదే విదంగా ప్రజలకు ఏర్పడే సమస్యలను ఎప్పటి కప్పుడు పరిశీలించి పరిస్కరిస్తూన్నామన్నారు.సిజనల్ వ్యాదుల పట్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

రక్తహీనత లేని సమాజాన్ని నిర్మిద్దాం

వేంపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త :

అనీమియా ముక్తా భారత్ కార్యక్రమంలో భాగంగా వేంపల్లె చింతలమడుగుపల్లెలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం ఇడుపులపాయ కోఆర్డినేటరు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడంతో పాటు అదనంగా ఫోలిక్ యాసిడ్ మాత్రలను వేసుకోవడంతో రక్తహీనతలేని సమాజం నిర్మించడానికి బాధ్యత తీసుకుందామని తెలిపారు. పాఠశాల ఆవణలో పరిసరాల పరిశుభ్రత గురించి దోమలు కుట్టకుండా, పుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం అంజనమ్మ, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సులోచన, ఉపాధ్యాయులు లక్ష్మి, నరసింహ, తదితరులు

కార్తీక సేవాపురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ నారాయణరెడ్డి

బద్వేలు అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త:

రాష్ట్ర బ్రాహ్మణ సంఘం పచ్చిమహెూదావరి జిల్లా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ద్వారకా తిరుమల సంతాన వేణుగోపాలస్వామి ఆవరణము వేద పాఠశాల నందు కార్తీక వనసమారాధన ఆత్మీయ సమ్మేళనము నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కరొనసమయంలో సేవచేసినటువంటి బ్రాహ్మ ణులందరికి ఘనంగా సత్కరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో చేసిన కార్తీక మాసంలో చేసిన రుద్ర పూజలు నిర్వహిస్తున్నందుకు వేదపాఠశాలకు, గోషాలకు చేసిన సేవలకు పశ్చిమగోదావరి జిల్లా బ్రాహ్మణ సంఘం వారు కార్తీక సేవారత్న పురస్కారాలకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులును ముందుగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే అనంతరం అఖిల భార త బ్రాహ్మన సంఘం ఉపాధ్యక్షులు సూరంపూడి కామేష్, సినీ హాస్యనటులుహాస్య బ్రహ్మ సూరంపూడి గుండు సుదర్శన్, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు యామిజాల నరసింహమూర్తి, ప్రపంచ స్థాయిలో మూడుసార్లు అవార్డులు అందుకున్న రాష్ట్ర బ్రాహ్మణ సంఘం సాంస్కృతిక చైర్మన్ బుచ్చిబాబు మిమిక్రీ ఆర్టిస్టు అయిన పెద్దల చేతుల మీదుగా వందల మంది వేద పండితులచే వేదమంత్రోచ్ఛారణ మధ్య ఘనంగా సత్కారం పొందారు.

డిఎస్పీ చేతుల మీదుగా భోజనశాల షెడ్డు ప్రారంభం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : డిఎస్పీ, మున్సిపల్ కమిషనర్

బద్వేలు అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త:

ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో భోజన వసతి కోసం, తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో మరియు కీర్తిశేషులు రాయపాటి సుబ్బయ్య, చేతిపట్టు వెంకటరెడ్డి, జ్ఞాపకార్థం వారి కుమారులు చేతిపట్టు నరసింహ రెడ్డి, రాయపాటి సుబ్బరాయుడు వారి సహకారంతో ఆశ్రమం నందు ఏర్పాటు చేసిన మరో షెడ్డును శుక్రవారం డీ,ఎస్పీ వంశీధర్ గౌడ్ మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకటకృష్ణారెడ్డి సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి వంశీధర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, సిఐ జి వెంకటేశ్వర్లు హాజరై అనంతరం డీఎస్పీ వంశీధర్ గౌడ్ మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా తిరుమల ట్రస్టు బెంగళూరు వారి సహకారంతో గవర్నమెంట్ స్కూల్స్ నందు చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు చదువుకు అవసరమైన సామాగ్రిని వితరణ చేస్తు మరెన్నో సేవా కార్యక్రమాలకు ముందుకువరావడం సంతోషకరం అన్నారు. నిరాశ్రయులైన వృద్ధులకు దాతలు తమ వంతు సహాయ సహకారం అందిస్తూ భోజనశాల కొరకు షెడ్డును నిర్మించడం మంచి పుణ్యకార్యం అన్నారు. అనంతరం ఆశ్రమ ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు మెప్మా టౌన్ మిషన్ మేనేజర్ అయ్యవారయ్య ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు సురేష్ బాబు మాడుపూరి హరి కన్నయ్య తో పాటు మెప్మా హెచ్ఆర్పీలు' ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకులు జమీల్‌ను పరామర్శించిన పుత్తా

కమలాపురం, నవంబరు 11, ప్రభాతవార్త:

అధికారం అడ్డం పెట్టుకొని దౌర్జన్యాలకు పాల్పడ్డ వైసిపి నాయకులు మరో 50 మంది రౌడీలతో టీడీపీ పార్లమెంటు కార్యదర్శి జమీల్, వారి అన్నలపైన దాడికి పాల్పడడం, వినాయకనగర్ సర్కిల్ బజాజ్ ట్రాక్టర్ షోరూం పక్కన సర్వే నెంబరు 229, 230లో మినిస్టర్ కాలనీ పేరుతో వెంచర్ వేయడం జరిగిందని ఈ వెంచర్‌కు పోయే దారిలో మినిస్టర్ కాలనీ ఏర్పాటు చేయక ముందు నుంచి టీడీపీ కడప పార్లమెంటు సెక్రటరీ జమీల్‌కు 4 సెంట్లు స్థలం ఉందని ఈ స్థలం అమ్మాలని జమీల్‌పైన ఒత్తిడి తెచ్చారు. కానీ జమీల్ ఎటు వంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా రెండున్నర సంవత్సరాల నుంచి స్థలం పెట్టుకొ ఉన్నారు. కానీ శుక్రవారం వైసిపి నాయకులు ఫోన్ చేసి కొలతలు వేస్తున్నాం నువ్వు మినిస్టర్ కాలనీ దగ్గరకు రమ్మని చెప్పి స్థలం దగ్గరకు పిలిపించి 50 మంది రౌడీలతో దాడికి పాల్పడ్డాడని జమీల్ వాపోయారు. ఈ దాడిలో మా అన్న ముస్తాక్ కాలు విరిగి పోయింది. ఇంకొక అన్నకు,నా స్నేహితుడికి తీవ్రంగా గాయాలయయ్యాయని తెలిపారు. గాయపడిన వారిని పుత్తా పరామర్శించి అండ గా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈయన వెంట తెదేపా నాయకులు హరిప్ర సాద్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 11, ప్రభాతవార్త:

ప్రభుత్వ స్థలం కబ్జా చేసి అక్రమ కట్టడాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా బాధ్యులు అంకన్న శుక్రవారం కడప ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ వేంపల్లె మండలం బక్కన్నగారిపల్లె గ్రామంలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టడంతో పాటు వాహన పార్కింగ్ కోసం మరికొంత స్థలాన్ని కబ్జా చేసిన భీమయ్యపై చర్యలు తీసుకోని రెవెన్యూ యంత్రాంగంవీఆర్ఓ మధుసూదన్‌రెడ్డిని వేంపల్లె తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేఎల్ఎంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

కడప ఎడ్యుకేషన్, నవంబరు 11, ప్రభాతవార్త:

భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం కేఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా.కె.చంద్రలు పోస్టర్ ప్రజెంటేషన్ తిలకించి విద్యార్థులను అభినందించారు. విద్యలో సంస్కరణలు తీసుకొచ్చిన మౌలానా అబుల్ కలాం జాద్ సేవలను కొనియాడారు. ప్రిన్సిపల్ డా.ఎంవీ రత్నమ్మ మాట్లాడుతూ విద్య మంచి భవిష్యత్తు కల్పిస్తుందని పేర్కొన్నారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో బహుమతులను కళాశాల ఎండీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అన్ని శాఖల విభాగాదిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, కార్యక్రమం కోఆర్డినేటర్ డా.టి.లక్ష్మీనారాయణ, ఏఆర్ జాన్ ఆనంద్‌లు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, స్వతంత్ర భారత మొదటి విద్యాశాఖామంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మొదట మనం అబుల్ కలాం ఆజాద్‌కు కృతజ్ఞతలు తెలుపుకోవాలన్నారు. విద్య విద్యార్థుల సమాజ సేవకు, దేశా భివృద్ధికి ఉపయోగపడాలని చదువుతూ పాటు నైతిక విలువలను కెరియర్‌ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, ఏవో జగదీశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, అధ్యాకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వరి వేరుశెనగ పంటలలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

వాల్మీకిపురం, నవంబర్ 11, ప్రభాతవార్త

వరి వేరుశెనగ పంటలలో యాజమాన్య పద్ధతులపై చిత్తూరు జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు టివి నాగపద్మిని రైతులకు శిక్షణ ఇచ్చారు.మండలంలోని పాతమంచూరు గ్రామంలో రైతలకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరి వేరుశెనగ పంటల దిగుబడిపై పలు సూచనలు సలహాలు అందించారు. పంటలకు ఏఏ మందులు పిచికారి చేయాలని అనే వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి హేమవతి, వీఎస్ఏలు నూర్‌అలీ,వీఏఏ ఫర్హత్, వాలంటరీలు మునికుమారి మరియు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న మోడి గో బ్యాక్ : సిపిఎం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

పోరుమామిళ్ళలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయ ం చేస్తున్న మోడీ గో బ్యాక్ అంటూ నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమామిళ్ళ సిపిఎం మండల కార్యదర్శి నగిరి భైరవ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రానికి న్యాయం చేయకపోవగా పదే పదే అన్యాయం చేస్తున్న ప్రధాని మోడి విశాఖ పర్యటనకు రావడం దుర్మార్గమని ఆయన అన్నారు. ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా వైఎస్సార్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. మోడి పర్యటన నేపథ్యంలో పాఠశాలలకు సెలవు ప్రకటించడం, దుర్మార్గమన్నారు. కార్యక్రమం విజయవంతం చేయాలని ఉద్యో గులందరినీ పురమాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నేప థ్యంలో మోడి పర్యటనకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాలతో నిరస నగా వామపక్ష పార్టీలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ళ మండల కమిటీ సభ్యులు వరలక్ష్మీ, శ్రీనివాసులు, లూర్థుమేరి, కునులూరి రవి, కడుగు ప్రసాద్, లక్షమ్మ, రామ తులసి, రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ళ సిఐ కడప విఆర్‌కు బదిలీ

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 11ప్రభాతవార్త:

కలకడ సిఐగా పనిచేస్తున్న సురేష్‌రెడ్డి పోరుమామిళ్ళ సిఐగా బదిలీ అయ్యారు. పోరుమామిళ్ళ సిఐగా ఉన్న రమేష్‌బాబు కడప విఆర్‌కు బదిలీపై వెళ్లారు. జిల్లాలో పలువురు సిఐలు బదిలయ్యారు.

క్రీడా పీఈటీలు కాదు.. క్రీడకు పట్టిన పీడలు

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణారెడ్డిలకు మధ్య వ్యక్తిగతంగా మనస్పర్థలు ఉన్నట్లు రామకృష్ణారెడ్డిని సెలక్షన్ కమిటిలో నియమించడం వల్లనే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పీఈటీలను తన ఆజ్ఞతో హాజరు కానివ్వకుండా అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఆయన ఆజ్ఞతోనే ఆ పీఈటీలు హాజరు కాకుండా తమ విద్యార్థులను కూడా పంపలేదని పలువురు పీఈటీలు గుసగుసలాడుకున్నారు.

జీతాలు తీసుకునేది ప్రభుత్వం నుండి.. పనిచేసేది ప్రైవేటు అసోసియేషన్‌కు

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీలు జీతాలు మాత్రం ప్రభుత్వం నుండి తీసుకుని, ప్రైవేటు ఆసోసియేషన్‌కు పనిచేస్తున్నట్లు విషయం అర్థమవుతోంది. గురువారం ప్రభుత్వ నిర్వహిస్తున్న ఎస్జీఎఫ్ జట్ల క్రీడా ఎంపికకు విద్యార్థులను హాజరు కానివ్వకుండా ఉంచడమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. జీతా లేమో ప్రభుత్వం నుండి తీసుకుని ప్రభుత్వం నిర్వహించే క్రీడల ఎంపికలలో పాల్గొనకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. .

క్రీడా స్ఫూర్తికి విరుద్దంగా పీఈటీల నిర్ణయాలు ః

ప్రభుత్వ పీఈటీలు తమ స్వార్థం కోసం వారి అసోసియేషన్ పెద్దల మెప్పు కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం తగదని క్రీడా అభిమానులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. క్రీడా స్ఫూర్తికి విరుద్దంగా పీఈటీలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. అసోసియేషన్ సభ్యుల మధ్య గొడవలు ఉంటే వారే చూసుకోవాలి కానీ విద్యార్థుల భవిష్యత్తుకు సాధనంగా ఉన్న ఎస్జీఎఫ్ జిల్లా జట్ల ఎంపికకు హాజరు పరచకుండా వారి బంగారు భవిష్యత్తుతో ఆడుకునే హక్కు పీఈటీలకు ఎవరు ఇచ్చారంటూ క్రీడా అభిమానులు ప్రశ్నిస్తున్నారు.

ఎటువంటి సమాచారం లేదు ః ఎస్జీఎఫ్ సెక్రెటరీ జిలాన్‌బాషా

ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు జిల్లా జట్ల ఎంపికకు పలు ప్రభుత్వ పాఠశాలల పీఈటీలు హాజరు కాకపోవడంపై ఎస్జీఎఫ్ సెక్రెటరీ జిలాన్‌బాషాను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఈ పోటీలకు పలువురు పీఈటీలు హాజరు కాకపోవడంపై ఎలాంటి సమాచారం లేదన్నారు. వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందా.. అని ప్రశ్నించగా ఈ విషయాలకు సంబంధించి ఆయన సమాధానం దాటవేశారు.

కుష్ఠు వ్యాధిపై శిక్షణా కార్య

చెరువుల కింద భూముల్లో పంట ఉత్పత్తిని పెంపొందించాలి

పెద్దతిప్పసముద్రం, నవంబర్ 11 ప్రభాతవార్త :

ఇటీవల భారీ వర్షాలకు చెరువులు నిండుగా నిండాయని, చెరువుల కింద వ్యవసాయం చేసుకునే రైతులు పంటలు పండించుకుని ఉత్పత్తి పెంపొందిం చాలని మండల అధికారి ఏవో ప్రేమలత సూచిం చారు. పీటీఎం మండలానికి చెందిన టి.సదుం గ్రామపంచాయతీలో గల రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం గ్రామ సమాఖ్య సంఘ సభ్యులకు జీవనోపాధి మెరుగుపరిచేందుకు కృషి జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి పథకం భాగంలో గ్రామ సమాఖ్య రైతు సంఘాల వారితో తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏవో ప్రేమలత, ఉపసర్పంచ్ మధుకర్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్ సుధాకర్‌రెడ్డి, వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శి ఎస్‌వో టీఎం లీడర్ బాలాజీనాయక్, సచివాలయ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన మార్కెట్ యార్డు చైర్మన్

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్ షాజహాన్లు శుక్రవారం లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డులో బాధ్యతలు చేపటా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తా మన్నారు. నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం మార్కెట్‌యార్డు సిబ్బంది సన్మానం చేశారు.

జీవ వైవిధ్య ప్రకృతి వ్యవసాయ విధానం

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె జీవ వైవిధ్యతో ప్రకృతి వ్యవసాయ విధానం చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ రమేష్‌బాబురావు పేర్కొన్నారు. శుక్రవారం దిన్నెపాడు గ్రామం నరసింహరాజుగారి పల్లెలో దిన్నెపాటి రవిరాజు పాలంలో మామిడి మొక్కలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా రమేష్‌బాబురావు మాట్లాడుతూ జీవ వైవిధ్యం ఉండేటట్లు రైతులు పొలాలను దుక్కులు చేసి పెట్టు కోవాలన్నారు. భూసార పరీక్షలు తప్పక చేయించుకోవాలన్నారు. మామిడి మొక్కలు నాటే టప్పుడు ఘన జీవామృతం లేదా ట్రైకోడెర్మా నూడా మోనస్ వాడి మొక్కలు నాటితే ఏపుగా చెట్టు పెరుగు తుందన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు మెంబర్ దిన్నెపాటి రవిరాజు, లక్కిరెడ్డిపల్లె మండల మాస్టర్ ట్రైనర్స్ సుబ్బ రామయ్య, కాంతమ్మ, సరస్వతి, చంద్ర మోహన్‌రెడ్డి, నాగార్జున, గంగిరెడ్డి, షాహీర్‌బాషా, నాగమణి, సుధాకర్ పాల్గొన్నారు.

ముస్తాక్ అహ్మద్ అక్రమ అరెస్టును ఖండించిన ఖాదర్ బాషా

కమలాపురం, నవంబరు 11, ప్రభాతవార్త:

ముస్లిం మైనార్టీల తరుపున శుక్రవారం అలుపెరగని పోరాటం చేస్తూ ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ మైనార్టీల హక్కుల కోసం పోరాడుతున్న తెదేపా రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్‌ను విజయవాడలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని కడప జిల్లా మైనార్టీ వదర్గాల ప్రజలను తీవ్రంగా కలచి వేసిందని కడప జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ముస్తాక్‌అహ్మద్‌ను విడుదల చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందో ళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రాఘవ రెడ్డి, నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

కమలాపురం, నవంబరు 11, ప్రభాతవార్త:

కమలాపురం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులు పడు తున్న ఇబ్బందులను కష్టాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో వ్యవసాయ సలహా మండలి నియమించిందన్నారు. రైతులకు ఆర్‌బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని మార్కెట్ కంటే తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ పరికరాల ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయలేదని కనీసం ఇప్పటికైనా త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేయాలని సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి కోరారు. అలాగే మార్కెట్ యార్డు ద్వారా ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులు తమ ఉత్పత్తులు విక్రయించుకోవాలని మార్కెట్ ధరలకు కొనుగోలు చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్.సి.పుల్లారెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం రైతులకు చేరేలా చూడాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సీఎస్ నారాయణరెడ్డి అధికారులను కోరారు.

పాతాళ సోమేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన

కమలాపురం, నవంబరు 11, ప్రభాతవార్త:

కమలాపురం పడమటి వీధిలోని పుట్టుశిలా, స్వయంభూ లింగంగా పేరు గాంచిన శ్రీశ్రీ పాతాళ సోమేశ్వర స్వామి దేవస్థానంలో ఈ సాయంత్రం అమ్మ వారి కి గాజులతో అలంకరించి మహిళా మణు లు కుంకుమార్చనలో పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. దర్శనానికి వచ్చిన భక్తులకు వివిధ మాలధారణ చేసిన స్వాములకు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్స రం కార్తీక మాసం సందర్భంగా కుంకుమార్చన, అమ్మవారికి గాజులతో ప్రత్యే కంగా అలంకరించి పూజలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వేమన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసే వరకు పోరాటం

వైవీయూ నవంబర్ 11, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధాన గేటు ముందు కూడలి ఏర్పాటు చేసి ఆ కూడలి మధ్యలో 20అడుగుల వేమనకాంస్య విగ్రహంను ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వి. గంగా సురేష్ తెలిపారు శు క్రవారం విశ్వవిద్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యోగివేమన విశ్వ విద్యాలయంలో ఉన్న వేమన విగ్రహాన్ని తొల గించి ఆ స్థానంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేశారని తూ తూ మంత్రంగా కొత్తగా నిర్మించిన ప్రధాన గేటు ముందు వేమన విగ్రహం అతి చిన్న విగ్రహం ఏర్పాటు చేయటం సమంజసం కాదని పేర్కొన్నారు. యోగి వేమన విశ్వ విద్యాలయం పేరుకు తగ్గట్టుగా కొత్తగా నిర్మించిన ప్రధాన ద్వారం ఎదురుగా కూడలి ఏర్పాటు చేసి కూడలి మధ్యలో పది అడుగులదిమ్మె 20 అడుగుల విగ్ర హాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రజలు అవసరాలు తీర్చాలని ప్రజల ఆవేదన

పీలేరు, నవంబరు 11ప్రభాతవార్త

ముందు ప్రజల అవసరాలు తీర్చి తరువాత సిబ్బ ందితో సమావేశాలు నిర్వహించుకోవాలని పీలేరు తహశీల్దారును ఉద్దేశించి వేచి ఉన్న ప్రజలు వాపో యారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద వివిధ రెవెన్యూ సమస్యలపై అధిక సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు వేచి ఉండా ల్సి వచ్చింది. తహశీల్దారు సంతకాల కోసం ప్రజలు ఉదయం నుంచి వేచి ఉన్నారు.

బేస్‌లైన్ వెరిఫికేషన్‌ను పరిశీలించిన ప్రథమ్ కోఆర్డినేటర్

రామాపురం.నవంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని బీసి కాలనీ బి.రాచ పల్లె రామాపురం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అన్నమయ్య జిల్లా ప్రథమ్ కో ఆర్డినేటర్ మహమ్మద్ అలీ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా గత నెలలో ఉపాధ్యాయులుకు బేస్‌లైన్ వెరిఫికేషన్ పై ఇచ్చిన శిక్షణపై 3,4,5 తరగతుల వెనుకబడిన విద్యార్థులకు కామన్ మెథడాలజీ పద్ధతిలో విద్యాబ్యోనపై అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాలను తరగతి గదులలో అమలు చేయా లన్నారు. అనంతరం విద్యార్థులు సామర్థ్యాలను అడిగి తెలుసుకుని ఆయన విద్యార్థుల చెప్పిన సమాధానాలు చెప్పడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముని స్వామి, విశ్వనాద్, రామచంద్ర, వెంకట సుబ్బయ్య, విజయశ్రీ, సుజాత, మునీర్ ఖాన్, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌ను కలసిన ఎంఈవో

రామాపురం.నవంబర్ 11 ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటి చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డిని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణుడు తన సిబ్బందితో కలసి ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి షాలువతో సన్మానించారు. విశ్వనాథరెడ్డి మొదటి సారి గా చైర్మన్ బాధ్యతలు తీసుకొనడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశా మన్నారు. ఆయన వెంట టీచర్స్‌యూనియన్ నాయకులు శివశంకర్‌రెడ్డి, రమేష్ రెడ్డి, ఎమ్మార్పి సిబ్బంది ఫల్గునరెడ్డి, చంశ్రేఖర్, గోవర్ధన్‌ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జడ్‌పి బాలుర పాఠశాల విద్యార్థి ఎంపిక

చిన్నమండెం.నవంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థి ఎంపి కయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యుడు డి.జయచంద్ర తెలిపారు. 9వ తరగతి చదువు తున్న వై.శ్రీహరినాయుడు అండర్-14 విభాగంలో వైఎస్ ఆర్ జిల్లా స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని తన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యా డు. శుక్రవారం పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఇ.శ్రీరాములు, ఉపా ధ్యాయ సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

మౌలానా అబుల్ కలాం ప్రతి ఒక్కరికి ఆదర్శం

కడప ఏడురోడ్లు, నవంబరు 11, ప్రభాతవార్త:

నగరంలోని 34వ డివిజన్‌లో ప్రాథ మిక ఉన్నత పాఠశాలలో స్థానిక కార్పొ రేటర్ అలీ అక్బర్ జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో మౌలా నా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేవంలో కేంద్ర తొలి విద్యాశాఖామంత్రిగా ఆయనను భారత రత్నతో సత్కరించారన్నారు. ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధుల ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జాకీర్, ప్రధానోపాధ్యాయురాలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాదయాత్ర దిగ్విజయం కావాలి

కడప ఏడురోడ్లు, నవంబరు 11, ప్రభాతవార్త:

సమరశంఖం పాదయాత్రను చిత్తూరు జిల్లా కుప్పం నుంచి ప్రారంభించి నట్లు కర్నాటి నాగభూషణంరెడ్డి రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్నా టి అమర్‌నాథ్‌రెడ్డిలు తెలిపారు. అనం తరం వారు మాట్లాడుతూ కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు సాగనున్న యాత్ర సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కర్నాటి అమర్‌నాథ్‌రెడ్డి లోకేష్ బాబును కలిశారన్నారు. ఏడాది పాటు ప్రజల మధ్యే ఉండే విధంగా పాదయాత్ర రూట్ మ్యాప్, యువత ఎదుర్కొం టున్న సమస్యలు, నిరుద్యోగం, ప్రధాన అంశాలుగా సాగనున్న లోకేష్ పాద యాత్ర తెలుగు యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసుకుంటూ ముందుకు సాగే విధంగా ప్రణాళికలు రూపొందిం చుకోవాలని పాదయాత్రలో నిరంతరం అనుసరించేలా చూడాలని లోకేష్‌బాబు సూచించినట్లు తెలిపారు. మాసాపేట శివ, దుంప వెంకటేశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ నవీన్, చిన్నరాముడు, నారాయణ స్వామి ఉన్నారు.

డేవిడ్ బ్రైనర్డ్‌కు న్యాయం చేయాలి

కడప ఏడురోడ్లు, నవంబరు 11, ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జాతీయ చైర్మన్ ఎ.డేవిడ్ బ్రైనర్డ్‌కు సంబంధించిన భూమిని కొంత మంది వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించి ఆయననే బెదిరిస్తున్నారని దీనికి సంబంధించి బాపట్లలో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తమరే డేవిడ్ బ్రైనార్డ్‌కు న్యాయం చేయాలని కడప జిల్లా ఎస్పీకి శుక్రవారం ఎస్సీ, ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ కడప జిల్లా ప్రెసిడెంట్ సి.బాబు విన్నవించారు. అనంతరం ఆయన మీడియాతో బాపట్ల జిల్లా, బాపట్ల మండలం హైదర్‌పేట్ రెవెన్యూ గ్రామ పొలంలో 1.06 ఎకరాల వ్యవసాయ భూమి డేవిడ్‌కు పూర్వీకకుల నుంచి సక్రమించిందన్నారు. ఈ భూమిని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకొని ఆయననే బెదిరిస్తున్నారని ఆయనకు న్యాయం చేయాలని కోరారు.

డాక్టర్ వైఎస్ఆర్ఎఫ్‌యూలో అబ్దుల్ కలాం జయంతి

వైవీయూ నవంబర్ 11, ప్రభాతవార్త

దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా యూనివర్సిటీ లో అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్యకళావతి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో చురుకు గా పాల్గొన్న ఆయన ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో భాగస్వాములయ్యారని తెలియ జేశారు. మౌలాన చేసిన సేవలకు గుర్తుగా ఆయన జయంతి సందర్భంగా నవంబర్ 11ను నేషనల్ ఎడ్యుకేషన్ డే గా జరుపుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపర్డెంట్ పవన్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ

పీలేరు, నవంబరు 11 ప్రభాతవార్తః

స్థానిక డిపో గ్యారేజీ అవరణంలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజారెడ్డి బోర్డు డైరెక్టర్ మాట్లాడుతూ అత్యధిక ఇందన పొదుపు సాధించిన లక్ష్మయ్య,ఎస్ఏ హక్ డ్రైవర్లను అభినందించారు. అనంతరం అయిల్ పొదుపు చేసినందుకు వారికి ప్రోత్సా హక నగదు బహుమతిగా రూ.500, రూ.300లు అందజేశారు. ప్రతి డ్రైవరు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఇంధన పొదుపులో పీలేరు డిపో ప్రథమస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యకమ్రంలో డిపో మేనేజరు బండ్లకుమార్, గ్యారేజీ ఇన్‌చార్జి హరినాథ, సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా అర్హులకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శ కంగా సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరేలా ముఖ్య మంత్రి వైయస్ జగ న్మో హన్ రెడ్డి పాలన కొన సాగి స్తున్నారని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు వైసిపి ఇన్చార్జ్ హిదాయత్ ఆధ్వర్యంలో ఖాదర్ హుస్సేన్ మజీద్ సమీపంలోని వీధులలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసు కున్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం అభివృద్ధి జగన్ లక్ష్యంగా మైనార్టీలకు పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో బీసీలకు రాజ్యాధికారం

దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌నాగలక్ష్మి నరసింహారావు

ప్రొద్దుటూరు నవంబర్ 11, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోని బీసీలకు తగిన గుర్తింపు తో పాటు రాజ్యాధికారం పొందే అవకాశం కలి గిందని దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు పేర్కొ న్నారు శు క్రవారం కడప కలెక్టరేట్ లోని బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ కనకదాస జయంతి ఉత్సవా లలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో జన్మించి ఆధునిక కవిగా తత్వవేత్తగా సంగీత కారుడుగా స్వరకర్తగా గొప్ప భక్తుడుగా కన్నడ భాషలో ఆయన రచించిన కీర్తనలు ప్రాచుర్యం పొందా యన్నారు. కన్నడ భాషలో ప్రజలకు అర్థమయ్యేలా రచనలు చేశారని తెలిపారు. ఇప్పటికీ కర్ణాటక ప్రభుత్వం అధికారికంగా శ్రీ శ్రీ కనకదాస జయంతిని నిర్వహిస్తున్నారంటే ఆయన గొప్పతనం అర్థమవుతోందన్నారు. ఆయ న అడుగుజాడల్లో మనమంతా పయనించాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర చరిత్రలో మును పెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు బిసి నాయ కులు బీసీ సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

డా.సయ్యద్ అహ్మద్‌కు ప్రాణదాత సేవా పురస్కారం

టి.సుండుపల్లె.నవంబర్ 11 ప్రభాతవార్త

సుండుపల్లె మండల కేంద్రం సిద్దారెడ్డి గారిపల్లెకు చెందిన ప్రముఖ సంఘసేవకులు డా.సయ్యద్ అహ్మద్‌కు అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం నందు రెడ్ డ్రాప్స్ సంస్థ ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి ప్రాణదాత సేవా పురస్కారం గుంతకల్ పట్టణ డిఎస్పీ నరసింగప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, మున్సి పల్ కమీషనర్ బండి శేషన్న అందజేశారు. డా.సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో తన తండ్రి ప్రభుత్వ ఉపాధ్యా యుడు అయిన సయ్యద్ అబూబకర్ సహకారంతో 15 సంవత్సరాల నుంచి రక్తదాన కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. తను ఇప్పటి వరకు 39 సార్లు రక్తదానం చేశానని, 40వేల మందికి పైగా అర్హులకు రక్తం ఏర్పాటు చేయడం జరిగిం దని తెలియజేశారు. ప్రతి ఇంటి నుంచి ఒక రక్త దాతను తయారు చేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ అవార్డుకు తనని ప్రత్యేకంగా ఎన్నుకున్నందుకు రెడ్‌డ్రాప్స్ సంస్థ జాతీయ అధ్యక్షులు, టంగుటూరి రెహమాన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అసమాన విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్

గాలివీడు.నవంబర్ 11 ప్రభాతవార్త

స్వతంత్ర సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసమాన విద్యావేత్త అని ప్రధానో పాధ్యా యులు డి.రెడ్డెన్న పేర్కొన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆజాద్ జన్మదినం సందర్భంగా ఆయన అభ్యసనం ద్వారా ఉన్నత విద్య అభ్య సించిన అపర మేధావి, సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్న స్వతంత్ర సమరయోధుడు, పాశ్చాత్య విద్యా వ్యవస్థలో ముఖ్యంగా సైన్స్ మరియు టెక్నా లజీలో బాగా ప్రావీణ్యం పొందిన మహనీయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

12న రూట రాష్ట్ర ఉర్దూ కాన్ఫరెన్స్

– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్

కడప ఏడురోడ్లు, నవంబరు 11, ప్రభాతవార్త:

రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర ఉర్దూ కాన్ఫరెన్స్ ను జయప్రదం చేయా లని రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ కడప నగరంలోని సామిదర్బార్ ఫంక్షన్ హాలులో 12వ తేదీ ఉదయం ఉర్దూ కాన్ఫరెన్స్, మధ్యాహ్నం రూట రాష్ట్ర శాఖ ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలి పారు. ఎన్నికల అధికారిగా రూట రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదయతుల్లా, ఎన్నికల పరిశీలకులుగా రూట సీనియర్ నాయకులు కె.అబుబకర్ సాహెబ్ వ్యవహరిస్తారని అన్నారు. రూట అసోసియేషన్ అధ్యక్షులు షాహిదుల్లా మాట్లాడుతూ రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా హాజరవుతారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్తార్ ఫైజీ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మహ్మద్ అయూబ్, రాష్ట్ర డెరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీం సాహెబ్, కోచైర్మన్ సయ్యద్ సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

వాల్మీకి ముదిరాజ్ ఐక్యవేదిక కోసం కలిసికట్టుగా నడుద్దాం

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:



వాల్మీకి ముదిరాజ్ ఐక్య వేదిక కోసం అందరం కలిసి కట్టుగా నడవాలని కర్నూలు జోన్ హోంగార్డు ఎస్.పి. మహేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం దేవలంపల్లె చెన్న కేశవ స్వామి ఆలయంలో వాల్మీ కి ముదిరాజ్ ఐక్యవేదిక కార్య క్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. అనం తరం మాట్లాడుతూ వాల్మీకులు తమ పిల్లలను మంచి విద్యావంతులుగా చేయాలని ఆయన సూచించారు. లక్కిరెడ్డిపల్లె వాల్మీకి ముదిరాజ్ ఆధ్వర్యంలో వన భోజన మహాజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ వరప్రసాద్, అన్నమయ్య, కడప జిల్లా నుంచి వాలల్మీకి ముది రాజ్ సంఘం నాయకులు రామచంద్రయ్య, మండల రామాంజనేయులు, విజయ భాస్కర్, రాజేంద్రబాబు, మూగి వెంకట రమణ, వాలల్మీకి సేవాదళ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రెడ్డప్ప, వీఆర్‌పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గువ్వల యోగానందబాబు, రామసముద్రం దొడ్డిపల్లి సర్పంచ్ ఆనంద్, మానవ హక్కుల జిల్లా అవగాహన సదస్సు అధ్యక్షులు చలపతి, కొర్లకుంట కృష్ణయ్య, సర్పంచ్ కేశవయ్య, శ్రీరాములు, రాజేష్, డీబీ నారాయణ పాల్గొన్నారు.

జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 11, ప్రభాతవార్త

మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ వారి ఆధ్వర్యంలో పురపాలక ఉన్నత పాఠ శాల, 2వ వార్డు నందు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాషా, జిల్లా అధ్య క్షులు జాకీర్ ఉమ్రి మాట్లాడుతు మౌలానా అబుల్ కల

కుష్టువ్యాధిపై శిక్షణ

దువ్వూరు, నవంబరు 11, ప్రభాతవార్త:

స్థానిక పీహెచ్‌సీ నందు వైద్యాధికారి డా.షమీరా ఆధ్వర్యంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు శుక్రవారం కుష్టువ్యాధిగ్రస్థులను గుర్తించే కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చర్మం పొడిగా ఉండడం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, మూతపడకపోవడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు ఉన్న వారిని గుర్తించి ఆసుపత్రికి పంపాలన్నారు. ఇక్కడ వైద్య చికిత్సలు నిర్వహించి వ్యాధినిర్ధారణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమం నవంబరు 15 నుంచి డిసెంబరు 5 వరకు జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో సీహెచ్‌వో విజయకుమారి, వైద్యసిబ్బంది శివరామయ్య, మురళీధర్‌రెడ్డి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తుదాఘాతంతో లైన్‌మెన్ మృతి

దువ్వూరు, నవంబరు 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడమడక గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న మల్లేశ్వర్‌రెడ్డి(27) అనే యువకుడు శుక్రవారం విద్యుదాఘాతానికి గురైమృతి చెందాడు. ఎడమకడ గ్రామ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సిద్ది మల్లేశ్వరరెడ్డి తన విధుల్లో భాగంగా సచివాలయ పరిధిలోని నారాయణ గ్రామ పొలాల్లో విద్యుత్తు స్తంభం వద్ద మరమ్మతులు చేస్తుండగా విద్యుత్తు తీగలు తగిలి పడిపోయాడు. వెంటనే మల్లేశ్వరరెడ్డిని చికిత్స నిమిత్తం స్థానికులు చాగలమర్రిలోని కేరళ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఇతని స్వగ్రామం రాజుపాలెం మండలం గాదెగూడూరుకు చెందిన యువకుడు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శిపై పీడీ ఆగ్రహం

దువ్వూరు, నవంబరు 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్రబల్లె గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శిపై శుక్రవారం మైదుకూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి యధుభూషణ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా, గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలోని రికార్డులు, మూమెంట్ రిజిష్టరును పరిశీలించారు. సచివాలయం సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఎక్కడికివెళ్లారని ప్రశ్నించారు. అలాగే గ్రామ సచివాలయంలో సర్పంచ్‌కు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఫిర్యాదు చేయడంతో ఈ విషయాలన్నిటిపై కార్యదర్శి పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి జగదీశ్వర్‌రెడ్డిని విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి పనితీరు సరిగా లేదని ఇలా అయితే పనులు ఎలా జరుగుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొండాపురం, నవంబరు 11, ప్రభాతవార్త :

కొండాపురం మండ లంలోని కడప-తాడి పత్రి ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చౌటుపల్లెకు చెందిన బెడుదూరు సూర్యనారాయణ(58) మృతిచెందారు. పోలీసుల వివరాల మేరకు కడప నుండి తాడిపత్రి వైపు వెళ్తున్న బొలెరో పికప్ వాహనం మసీదు వద్ద బెడుదూరు సూర్యనారాయణ ద్విచక్రవాహనంపై ఎదురుగా వస్తుండగా ఢీకొంది. సూర్యనారాయణను ప్రథమ చికిత్స కోసం తాడిపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకువెళ్లాలని రెఫర్ చేశారు. మార్గమద్యంలో ఆయన మృతిచెందారు. ఎస్సై సత్యనారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

కొండాపురం స్టేషన్ ప్యాసింజర్ రైలు ఆపాలి

కొండాపురం, నవంబరు 11, ప్రభాతవార్త :

కొండాపురం రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ రైలు ఆపాలని అఖిలపక్షం నాయకులు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం కొండాపురంకు వచ్చిన డీఆర్ఎం కె.వెంకట రమణారెడ్డిని అఖిలపక్షం నాయకులు కలిశారు. బ్రిటిష్ కాలం నుండి కూడా కొండాపురంలో ప్యాసింజర్ రైళ్లను ఆపారని, కరోనా వచ్చినప్పటి నుండి రైళ్లను ఆపడం లేదని తెలిపారు. ప్రయాణికులు, విద్యార్థుల అసౌకర్యాన్ని తొలగించేందుకు ప్యాసింజరు రైలును ఆపాలని ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఆయన అన్నారు. స్టేషన్‌లో ఆగే ప్రతి రైలుకు 50కిపైగా టికెట్లు ఉండాలని, అలా ప్రయాణికులు లేనందునే రైళ్లను ఆపడం లేదని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల నుండి ఆదేశాల వస్తే రైలును ఆపుతామన్నారు.కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు రమణారెడ్డి, కొండాపురం బాబు, సీపీఎం నాయకులు మనోహర్‌బాబు, బహుదూర్, జయంత్, సుబ్బారావు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన వైకాపా

వేంపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త :

వైఎస్ఆర్‌సీపీ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను ప్రధాని మోదీ వద్ద తాకట్టు పెడుతోందని ఏపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ రాష్ట్రానికి పట్టిన శనిగ్రహం అన్నారు. ప్రధానమంత్రి విశాఖ పర్యటనకు నిరసనగా శుక్రవారం వేంపల్లెలో ఆ పార్టీ నాయకులు నల్ల జెండాలు, రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. పులివెందుల పులి జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని మోదీ ముందు పిల్లిలా మారడం దురదృష్టకరం అన్నారు. రాష్ట్రంలోని మిగతా పార్టీల పరిస్థితి కూడా అదే విధంగా తయారైందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కటే రాష్ట్రానికి ఆత్మబంధువు అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా విభజన హామీలపై రాహుల్‌గాంధీ స్పష్టత ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

రాజంపేటలో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన 'పోలా'

రాజంపేట అర్బన్, నవంబరు 11 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని ఈడిగపాళెం మున్సిపల్ కాంప్లెక్సులో కలెక్టర్ మంజూరు చేసిన ఆధార్ కేంద్రాన్ని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మున్సిపాలిటి 2 ఆధార్ కేంద్రాలను మంజూరు చేసిన కలెక్టర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమ ఆధార్‌కార్డులు అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.జనార్దన్‌రెడ్డి,మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు నవీన్, నాను పాల్గొన్నారు.

ఆధునిక విద్యకు ఆధ్యుడు ఆజాద్

సంబేపల్లె.నవంబర్ 11 ప్రభాతవార్త

విద్యా సంస్కరణలకు, ఆధునిక విద్యకు ఆధ్యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ నవంబర్ 11న జన్మించాడని, ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా 2008 నుండి దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. భారత ప్రభుత్వం 1992లో ఆయనకు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇచ్చి గౌరవించిందన్నారు. ఆధునిక ఐఐటీలు ఆయన ఆలోచనలనుంచి పురుడుపోసుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే దేశ భవిష్యత్తు

రాజంపేట అర్బన్, నవంబరు 11 ప్రభాతవార్త

సమాజంలో విద్య ఒక ఆయుధమని, విద్యతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని అన్నమాచార్య విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మౌలానఅబ్దుల్‌కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు విద్యతో ప్రపంచాన్నే మార్చవచ్చు అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన ఎస్.షాహీన్, కె.అపర్ణ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎల్లారెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.బాలనాగేంద్రప్రసాద్, పి.విజయ్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు హెల్పింగ్ హ్యాండ్స్ దుప్పట్లు పంపిణీ

రాజంపేట అర్బన్, నవంబరు 11 ప్రభాతవార్త

కోవిడ్ సమయంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచిన రాజంపేట హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేసింది. శుక్రవారం హెలి ప్రం గ్‌హ్యాండ్స్ సంస్థ వార్షికోత్సవాన్ని పు రస్కరించుకొని కార్మికులకు దుప్పట్ల ను పంపిణీ చేయడంతో సముచితంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మాజీ ఎంఇఒ మేడా చెంగల్‌రెడ్డి, ఎస్‌పి రాధాకృష్ణారెడ్డి, ఎస్.అబ్దు ల్లా, పి.దయానంద, శివరాజు, చీనేపల్లె చెంగయ్య

ఘనంగా అబుల్ కలాం జయంతి

ఓబులవారిపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:

సమాజానికి భారత దేశ యువతకు మౌలానా అబుల్ కలాం ఆదర్శప్రాయుడని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.రమణరాజు అన్నారు. విద్యా రంగంలో ఎనలేని కృషి చేసి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అంతే కాకుండా భారత దేశంలో అనేక విద్యా సంస్కరణలు తీసుకొచ్చి మధ్య భారతదేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు నృత్య, సాంస్కృతిక పోటీలు నిర్వహించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ దస్తగిరి, పీడీ శారదా, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పాలంబడి కార్యక్రమం

మైదుకూరు, నవంబర్ 11

ప్రభాతవార్త :

మైదుకూరు సిఎల్ఆర్‌సి భవనం నందు శుక్రవారం వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందికి డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమములో భాగంగా అవగాహన కార్యక్రమం, పంటల్లో పాటించవలసిన మంచి వ్యవసాయ పద్ధతులు శిక్షణ, సర్టిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలలో పొలంబడి యొక్క ఉద్దేశ్యాన్ని మైదుకూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యం. క్రిష్ణమూర్తి వివరించారు. పొలంబడి కార్యక్రమంలో రైతులకు శిక్షణ ఇవ్వవలసిన సమగ్ర యాజమాన్య సస్యరక్షణ పద్ధతులను పొలంబడి మాస్టర్ ట్రైనర్ అయిన నాగరాజు, సహాయ వ్యవసాయ సంచాలకులు, బద్వేలు వారు క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు, మైదుకూరు డివిజన్ల మండల వ్యవసాయాధికారులు, రైతు భరోసా సిబ్బంది, ఎఫ్‌టిసి ఎ.ఓ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యం అమోఘం

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 11 ప్రభాతవార్త

ప్రకృతి సేద్యం పట్ల సంబంధిత సిబ్బంది సూచిస్తున్న పనితీరు అమోఘమని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన సంబంధిత సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుకుమార్‌రెడ్డి, ధ్వజారెడ్డి, సాయి, ప్రకృతి సేద్యం ఎడిఎ కవిత, అగ్రికల్చర్ ఆఫిసర్ సుధాకర్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్‌ట్రైనర్, ఇన్‌ఛార్జిలు, పిఆర్‌పిలు, ఎల్‌టులు, సంబంధిత ఐదు మండలాలకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వం కలిగి ఉండాలి

పులివెందుల రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త :

పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వం కలిగి ఉండాలని కర్నూలు రేంజి హోంగార్డు కమాండెంట్ భరత్‌కుమార్ అన్నారు. శుక్రవారం పులివెందుల అర్బన్ సీఐ రాజు, ఆర్ఐ జార్ స్వీయ పర్యవేక్షణలో సీఐఎస్ఐ గ్రౌండ్ నందు పులివెందుల సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు, పోలీసు సిబ్బందికి సంపూర్ణ ఫిట్‌నెస్ సాధించేందుకు అవలంబించాల్సిన విధివిధానాల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు.

అన్నివర్గాలకు సముచిత న్యాయం చేసిన ఘనత వైఎస్ఆర్‌సీపీదే

వేంపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త :

రాష్ట్రంలో అన్నివర్గాలకు సముచిత న్యాయం చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్నివిధాలా అభివృద్ధి చేశామని తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టిలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించిన వైఎస్ఆర్‌సీపీదే అన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత తెదేపా నాయకులకు లేదన్నారు. దీనిపై పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనరు, ఏపీఐఐసి డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఇడుపులపాయ సర్పంచి చలపతి, దేవస్థాన ఛైర్మన్ రాఘవేంద్రప్రసాద్, కురాకుల వెంకటేష్, మార్కెట్ కమిటి డైరెక్టరు వి.రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ బ్రహ్మయ్య, వార్డు సభ్యుడు ముత్యాల అంజి, నాయకులు ఆర్ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, నిసార్‌బాషా, జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావాలు పెంపొందించుకోవాలి

-సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి రూరల్.నవంబర్ 11 ప్రభాతవార్త

ప్రస్తుతం సమాజంలోని ప్రజలు భక్తి భావాలు పెంపొందించు కోవాలని టిటిడి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. శుక్రవారం రాయచోటి మండలం అబ్బవరం పంచాయతీ ఇందుకూరు పల్లెలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సమైఖ్యంగా ఆప్యాయతతో అనురాగం పంచుకుంటూ భక్తి భావాలను కూడా పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈర్ష్యద్వేషాలు లేకుండా కులమతాలకు అతీతంగా ఉండాలని కోరారు. ఆలయకమిటి ప్రసాద్‌బాబును ఘనంగా దుశ్శాలవతో సన్మానించి పూజారులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మన్నేరు రామాంజనేయులు, సుబ్బయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, ఆదినారాయణ, వెంకటరమణ, మేస్త్రీరమణ పాల్గొన్నారు.

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జీవితం విద్యార్థులకు ఆదర్శం

చిట్వేలి, నవంబరు 11 ప్రభాతవార్త

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జీవితం విద్యార్థులకు ఆదర్శమని మండల సీనియర్ ఉపాధ్యాయులు కమతం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన జన్మదినాన్ని జాతీయ విద్య దినోత్సవంగా జరుపుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. శుక్రవారం పాత చిట్వేలిలోని పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యా వ్యవస్థలో పటిష్ట మార్పులకు, హిందూ ముస్లింల ఐక్యత కృషిలోనూ తన పాత్ర కీలకమన్నారు. భారతరత్నగా ప్రభుత్వం ఆయనను గౌరవించిందని, అలాంటి గొప్పవారిని స్మరించుకోవడం మన అదృష్టమని, వారిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని పిల్లలకు సూచించారు. కార్యక్రమంలో సహా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలక్ ఖాదర్‌బాషను పరామర్శించిన రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.నవంబర్ 11 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం బోస్‌నగర్‌కు చెందిన కాలక్ ఖాదర్‌బాషను శుక్రవారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పరామర్శించారు. కాలక్ ఖాదర్‌బాష కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం తీసుకుంటున్న వైద్యం వారి కుటుంబ స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తాను అన్ని వేళలా అందుబాటులో ఉంటూ తనవంతు సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈయన వెంట రాయచోటి రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మురికినాటి సుబ్బారెడ్డి, సోనీరాజ్ ఖలీం, హబీద్ పాల్గొన్నారు.

స్వామిత్ర సర్వేను పారదర్శకంగా చేపట్టాలి : తహశీల్దారు రవి

పీలేరు, నవంబరు 11ప్రభాతవార్తః

స్వామిత్ర సర్వేను పారదర్శకంగా చేపట్టాలని పీలేరు వీఆర్వోలను తహశీల్దారు రవి ఆదేశించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో తహశీల్దారు సమావేశమైయ్యారు. ఈసందర్భంగా విలేకరు లతో మాట్లాడుతూ స్వామిత్ర కార్యక్రమం అంటే గ్రామాలలో గ్రామ కంఠం భూములకు యాజమాన్యపు హక్కు కల్పించడమే అన్నారు. ఒకే గ్రామంలో గ్రామకంఠం భూమి సరిహద్దులను గుర్తించి ఆభూమిపై అనుభవం ఉన్నవారు యాజమాన్యపు హక్కును కల్పి ంచే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిం దన్నారు. ఎలాంటి అభ్యంతరాలు లేని గ్రామకంఠం భూములకు యాజమాన్యపు భక్కులను కల్పిస్తామన్నారు. అభ్యంతరాలు ఉన్న వాటికి మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ , తహశీల్దారు, ఆర్డీవో స్థాయిలో అంచెలంచెలుగా విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించి యాజమాన్యపు హక్కును కల్పించే ఏర్పాట్లు జరుగుతాయన్నారు. తద్వారా ప్రతి గ్రామంలోనూ గ్రామ కంఠం భూములను యాజమాన్యపు స్వేచ్ఛ లభిస్తుందన్నారు.

విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన వ్యక్తి మౌలానా అబుల్ కలాం

-డా.యం.సుధాకర్‌రెడ్డి

రాయచోటి.నవంబర్ 11 ప్రభాతవార్త

భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన తర్వాత మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెట్టారని శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.యం.సుధాకర్‌రెడ్డి అన్నారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం శ్రీ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 134వ జన్మదినోత్సవాన్ని పురష్కరించుకుని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆద ర్యంలో ఎఐసిటిఇ వ్యవస్థాపన ఖరగ్పూర్ ఐఐటి స్థాపన, యూజిసి నియామకం, సెకండ్రీ ఎడ్యుకేషన్ వంటి వ్యవస్థలను స్థాపించి దేశాన్ని విద్యారంగంలో అగ్రస్థానానికి తీసుకెళ్లారని సుధకార్‌రెడ్డి చెప్పారు. స్త్రీలకు ఉచిత మరియు నిర్బంద విద్యను అమలు చేయాలని గట్టిగా నొక్కి ఒక్కానించారని గుర్తు చేశారు. భారత ప్రభుత్వం ఈయన సేవలు గుర్తించి భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజి, వైఎస్ ప్రిన్సిపల్ డా.లక్ష్మీనారాయణ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను చెల్లించండి

మండలమీట్‌లో ప్రజాప్రతినిధులు

ఎర్రగుంట్ల నవంబర్ 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామాలలో చాలాకాలంగా సమస్యలు నెలకొన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని మండల పరిధిలోని ఎంపీటీసీలు ప్రజా ప్రతి నిధులు ఎంపీడీవోని కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సభాభవన్‌లో మండల ఎంపీపీ మూలెలక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు తమ గ్రామాలలోని సమస్యలపై ఆవేదన వెలిబుచ్చుతూ, సమస్యలన్నింటినీ ఎంపీపీ మూలె లక్ష్మీదేవి ఎంపీడీవో ఎస్. సూర్యనారాయణరెడ్డి దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా చిన్న దండ్లూరు నుండి ఆర్టీపిపికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని, చిలంకూరు గ్రామంలో బస్సులు బస్‌స్టాప్ వద్ద ఆపడం లేదని, గవర్నమెంట్ స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్లు లేవని,కోడూరు గ్రామంలో కరెంటు స్తంభాల సమస్య నెలకొందని, చాలా గ్రామాల్లో సీసీ రోడ్లు అవసరమున్నాయని, ఇంతకు ముందు తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని ప్రజాప్రతి నిధులు ఆసహనం వ్యక్తం చేశారు. ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి స్పందించి సంబంధిత అధికారులతో ఎంపీటీసీలకు వివరణ ఇప్పించారు. ఎంపీడీవో మాట్లా డుతూ గ్రామాలలో కొన్ని సమస్యలు నెలకొన్న మాట వాస్తవమేనని వాటిని త్వర లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్‌జీవన్ పథకం ద్వారా ఎర్రగుంట్ల మండలానికి ఆరు కోట్లు వచ్చాయని వాటితో అన్ని గ్రామాల్లోని నీటి సమస్యలు పరిష్కరిస్తామని, రబీ సీజన్లో 35శాతం సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ చేశామని వాటికి అవసరమైన యూరియా డీఏపీ రైతు భరోసా కేంద్రాల ద్వారా త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు.

సంక్షేమం అభివృద్ధిలతో స్వర్ణయుగంగా జగన్ పాలన

-గడపగడపలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి.నవంబర్ 11 ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమాలతో రాష్ట్రంలో స్వర్ణయుగంగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నాడని వైఎస్సార్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాధవరం సచివాలయం పరిధిలోని కస్పా, రెడ్డివారిపల్లె, హరిజనవాడలలో శ్రీకాంత్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, సమస్యలపై ఆరాదీస్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ గడపగడప తిరిగి పథకాల అమలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారికి పథకాలు అందేలా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సిఎం జ